క్లుప్తంగా

'ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తోంది'

● బీజేపీ నేత ఏలేటి మల్లికార్జున్ రెడ్డి



భీమ్‌గల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయకుండా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోందని బీజేపీ రాష్ట్ర నాయకుడు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి విమర్శించారు. శనివారం కురిసిన వర్షాలకు గోన్‌గొప్పుల, సికింద్రాపూర్ గ్రామాల్లో ధ్వంసమైన వరి పంటలను మల్లికార్జున్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ.. వడగండ్ల వానకు నష్టపోయిన వరి పంటలను అధికారులు వెంటనే పరిశీలించి నష్ట పరిహారం చెల్లించాలని అధికారులను డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి ఉంటే రైతులకు ఉపయోగపడేదని తెలియజేశారు.

అధికారుల పేర్లు మార్చరా?



రెంజల్(బోధన్): ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఏళ్ల కిందట బదిలీ అయిన అధికారుల పేర్లను తొలగించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. అధికారుల చాంబర్‌కు ఆనుకుని బయట గోడలకు ఏర్పాటు చేసిన బోర్డులు నామమాత్రంగా దర్శనమిస్తున్నాయి. పనుల కోసం కార్యాలయాలకు వచ్చిన జనాలు పేర్లు చూసి విస్తుపోతు న్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లే దు. ఇప్పటికైనా పేర్లు మార్చాలని కోరుతున్నారు.

బ్రాహ్మణ సంఘం అభివృద్ధికి కృషి

నిజామాబాద్ సిటీ: బ్రాహ్మణ సంక్షేమం సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని సంఘం ఇందూరు నూతన అధ్యక్షుడు కిరణ్ దేశ్‌ముఖ్ అన్నారు. నగరంలోని రైల్వే స్టేషన్ రోడ్డులోగల గీత భవనంలో ఆదివారం సంఘం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ్‌ముఖ్ మాట్లాడుతూ.. బ్రాహ్మణ సంఘంలో సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఉపాధ్యక్షులు పురుషోత్తం పట్వారి, ఉదయ్, కరుణ శ్రీ,, శశికాంత్ కులకర్ణి, ప్రధాన కార్యదర్శి రొట్టె సురేష్, కోశాధికారి రమేష్ కులకర్ణి, జనగామ చంద్రశేఖర శర్మ, శంకర్ రావు కులకర్ణి, సామ్య, వేలేటి గౌరీ శంకర శర్మ ఉన్నారు.

రిజర్వేషన్లు అమలు చేయాలి

నిజామాబాద్‌నాగారం: కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను ప్రయివేటీకరణ చేస్తున్న నేపథ్యంలో ఖచ్చితంగా రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర మాలమహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల నాగరాజు తెలిపారు. నగరంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఆదివారం 'రిజర్వేషన్ల'పై కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 25న హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి అన్యాయం చేస్తే సహించబోమన్నారు. జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య, కార్యదర్శి నాంది వినయ్, నగర అధ్యక్షుడు ఎడ్ల ధన్‌రాజ్, నాయకులు గంగాధర్, రాజేంధర్, సాయన్న, మాధవి, కిష్టయ్య పాల్గొన్నారు.

'మల్లన్న'పై చర్యలు తీసుకోవాలి



ధర్పల్లి: ఎమ్మెల్సీ కవితపై అసభ్యకరంగా మాట్లాడుతున్న క్యూ న్యూస్ అధినేత తీన్మార్ మల్లన్నపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని భారత జాగృతి నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ కన్వీనర్ మల్లెల సాయిచరణ్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం ఆయన మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రూరల్ విద్యార్థి విభాగం కన్వీనర్ రాము, యూత్ కో-కన్వీనర్ విక్కీ, మండల కన్వీనర్ గంగాదాసు పాల్గొన్నారు.

అటకెక్కిన భవన నిర్మాణం

● బాల్కొండలో 2016లో నీటిపారుదల శాఖ కార్యాలయ భవనానికి శంకుస్థాపన
● ముందుకు సాగని పనులు
● 'సన్నిహిత'లో కొనసాగుతున్న కార్యాలయం



బాల్కొండలో పిల్లర్ల దశలోనే నిలిచిపోయిన నీటి పారుదల శాఖ కార్యాలయ భవన నిర్మాణం

బాల్కొండ: మండల కేంద్రంలో నిర్మించ తలపెట్టిన చిన్న నీటిపారుదల శాఖ సెక్షన్ కార్యాలయ భవన నిర్మాణ పనులు ఆటకెక్కాయి. కార్యాలయ భవన నిర్మాణం కోసం ప్రభుత్వం 2016లో రూ.9.41 లక్షల నిధులను మంజూరు చేసింది. అదే ఏడాది పనులకు శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచి పనులు ఇప్పటివరకు పిల్లర్ల స్థాయి దాటలేదు. నాలుగేళ్లుగా పనులు ముందుకు సాగడం లేదు. ఆయకట్టు రైతులకు నీటి పారుదల శాఖ అధికారులు అందుబాటులో ఉండాలని నియోజకవర్గానికి ఒక సెక్షన్ కార్యాలయాన్ని కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కానీ కార్యాలయాల నిర్మాణంలో మాత్రం శ్రద్ధను కనబరచడం లేదు. బాల్కొండలో కాంట్రాక్టర్ సకాలంలో పనులు ప్రారంభించినా అవి ముందుకు సాగలేదు. పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ మధ్యలోనే మృతి చెందడంతో మరో కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించారు. కాని ఇప్పటికి ఆ పనులు ముందుకు సాగలేదు. భవన నిర్మాణం పూర్తి కాలేదు. మళ్లీ రీటెండర్లు చేసే పరిస్థితి తప్ప వేరే మార్గం లేదని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

సన్నిహితలో కార్యాలయం..

మండల కేంద్రంలో చిన్న నీటి పారుదల శాఖ సెక్షన్ కార్యాలయాన్ని తాత్కాలికంగా రెవెన్యూ అధికారులు సేద తీరే సన్నిహిత భవనంలో నిర్వహిస్తున్నారు. ఇరుకు భవనంలోనే ఈఈ, డీఈఈ, ఏఈఈల కార్యాలయాలను నిర్వహిస్తున్నారు. దీంతో నీటి పారుదల శాఖ అధికారులకు కార్యాలయంపై సంతృప్తి లేదు. అటు రెవెన్యూ అధికారులకు ఉన్న సన్నిహితను నీటి పారుదల శాఖ అధికారులు వినియోగిస్తున్నారనే ఆవేదన మిగిలింది. ఉన్నతాధికారులు స్పందించి నూతన కార్యాలయ భవనాన్ని వెంటనే నిర్మించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.





శంకుస్థాపన చేసిన శిలాఫలకం.. సన్నిహితలో కొనసాగుతున్న నీటి పారుదల శాఖ కార్యాలయం

ఆ టెండర్లు రద్దయ్యాయి

గతంలో నీటిపారుదల శాఖ సెక్షన్ కార్యాలయ భవన నిర్మాణం కోసం వేసిన టెండర్లు రద్దయ్యాయి. కార్యాలయ భవనం విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే నిర్ణయం తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం.

– సురేశ్, డీఈఈ, బాల్కొండ

అటెన్షన్ ప్లీజ్..

మిషన్ భగీరథ నీరు లీకేజీ



బోర్గాం(కె)లో రోడ్డు మీదికి ఉబికి వస్తున్న మిషన్ భగీరథ నీరు

మాక్లూర్ మండలంలోని రెండో డివిజన్ పరిధి బోర్గాం(కె) గ్రామంలో పైపులైన్ లీకేజీ అయి మిషన్ భగీరథ నీరు రోడ్డు మీదికి వస్తోంది. ఫలితంగా ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. లీకేజీలు తరుచూ జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవటం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వేసిన బీటీ రోడ్డు కారణంగానే లీకేజీలు ఏర్పడ్డాయని గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ దేశెట్టి సాయిరెడ్డి చెబుతున్నారు. మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. స్థానిక కార్పొరేటర్ రాజాసింగ్‌ను వివరణ కోరగా.. లీకేజీ మాట నిజమే నని ఈ విషయమై మున్సిపల్ కార్పొరేషన్ ఏఈ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

– మాక్లూర్

ప్రశ్నించాల్సిన అధికారి పేరు: వాజిద్, మున్సిపల్ కార్పొరేషన్ ఏఈ

ఫోన్ నంబర్ : 78159 57059

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి



యాత్ర చేస్తున్న ఎమ్మార్పీఎస్ నేత నరేశ్

మాక్లూర్: ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ చేపట్టిన మాదిగల సంగ్రామ యాత్ర ఆదివారం మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో వర్గీకరణ బిల్లు పెడతామని మాదిగలకు హామీ ఇచ్చిన బీజేపీ మోసం చేసిందన్నారు. బీజేపీ ఇప్పటికైనా పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని, లేకుంటే ఏప్రిల్ 4న హైదరాబాద్‌లో జరిగే మాదిగల సభలో భవిష్యత్ ప్రణాళిక రూపొందించుకొని బీజేపీని రానున్న ఎన్నిల్లో ఓడిస్తామని హెచ్చరించారు. మందకృష్ణ మాదిగ 29 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణకై ఉద్యమిస్తుంటే ఏ ఒక్క ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు ముందుకు రాకపోవటం విచారకరమన్నారు. నాయకులు మునుగూరి ప్రణీత్, సరికెల పోశెట్టి, యమున, పద్మ, భరత్, బాలు, మహిపాల్, అడేళ్ల, అభిలాష్ పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి



వర్నిలో మాట్లాడుతున్న సీపీఎం నేత శంకర్



ఆర్మూర్‌లో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సీపీఎం నేతలు

వర్ని: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వవిధానాలకు వ్యతిరేకంగా ఈనెల 24న సీపీఎం తలపెట్టిన జన చైతన్య బస్సు యాత్ర జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శంకర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం వర్ని పార్టీ కార్యాలయంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. వర్ని ఏరియాలోని ఆరు మండలాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. అనంతరం శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. ఈనెల 24న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో బహిరంగ సభ ఉంటుందని, బహిరంగ సభకు సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు విజయ రాఘవన్ హాజరవుతున్నారని తెలిపారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం యువతకు 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిందన్నారు. జన్‌ధన్ పేరుతో ప్రజల ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని కుచ్చుటోపి పెట్టిందని మండిపడ్డారు. యువత బీజేపీ ఉచ్చులో పడొద్దని కోరారు. సీపీఎం వర్ని ఏరియా కార్యదర్శి నన్నే సాబ్, నాయకులు గంగాధర్, మహమ్మద్ ఖాన్, నాగనాథ్, గాయత్రి, లక్ష్మి, సాయిబాబు, తదితరులు పాల్గొన్నారు .

పోస్టర్ల ఆవిష్కరణ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని సీపీఎం ఆర్మూర్ డివిజన్ కార్యాలయంలో సీపీఎం నాయకులు జనచైతన్య యాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎం ఆర్మూర్ ఏరియా కార్యదర్శి వెంకటేష్ మాట్లాడారు. జిల్లాలోని లౌకికవాదులు, మేధావులు హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం ఆర్మూర్ ఏరియా కమిటీ సభ్యులు కూతాడి ఎల్లయ్య, సిద్ధ నాగరాజు, తోకట్టి భూమేశ్వర్, పుల్దీప్ శర్మ, గంగాధర్, జోహార్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

పే స్కేలు అమలుపై హర్షం



మోర్తాడ్: సెర్ప్ ఉద్యోగులకు పే స్కేల్ అమలు చేస్తూ ఉత్తర్వులను జారీ చేయడాన్ని స్వాగతిస్తూ మోర్తాడ్‌లో ఐకేపీ ఉద్యోగులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో సెర్ప్ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తడకల శ్రీనివాస్, సీసీలు తడపాకల మహేందర్, గాజుల శ్రీనివాస్, ఈర్గాల రాజేశ్వర్, స్త్రీనిధి మేనేజర్ సరస్వతి, మోర్తాడ్ మండల వీవోఏలు, గ్రామ సమాఖ్య అధ్యక్షులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ అంబేడ్కర్ మాల సంఘం పోచమ్మ గల్లీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పింజ సుదర్శన్, ఉపాధ్యక్షుడిగా నీరడి బాలరాజ్‌లను ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కుల సంఘం సభ్యులు నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులను పూలమాలతో సత్కరించారు. కుల సంఘ సభ్యులు పింజ అశోక్, వెన్న రమేష్, పింజ భాజన్న, వెన్న మోహన్, పులి యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టరు నిర్లక్ష్యం.. పాదచారులకు సంకటం



రెంజర్లలో ఇళ్ల మధ్యలో నిలిచిన వర్షపు నీరు

బాల్కొండ: ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామంలో ఇళ్ల మధ్య రోడ్డుపై వర్షపు నీరు నిలిచి ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. కాంట్రాక్టరు సరైన విధంగా సీసీ రోడ్డు నిర్మించక పోవడంతో నీరు రోడ్డు మధ్యలో నిలిచిపోయింది. సీసీ రోడ్డుకి ఇరు వైపులా భవనాలు నిర్మించడంతో రోడ్డు ఎత్తు తక్కువ అయింది. దీంతో వర్షపు నీరు ఎటూ వెళ్లలేని పరిస్థితి నెలకొంది. మురికి కాలువలు సరిగా నిర్మించక పోవడం వల్ల కుంటలు తలపించేలా వర్షపు నీరు నిలుస్తుంది. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కేటీఆర్ కనుసన్నల్లోనే పేపర్ లీక్



బాల్కొండలో కేసీఆర్, కేటీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న కాంగ్రెస్ నేతలు



ముప్కాల్‌లో..

టీఎస్‌పీఎస్‌సీ నిర్వహించే పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ కావడాన్ని నిరసిస్తూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..కేటీఆర్ కనుసన్నుల్లోనే పేపర్ లీక్ అయిందని ఆరోపించారు. ఉద్యోగ అభ్యర్థుల జీవితాలతో ఆడుకుంటున్న ఈ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. సీఎం, మంత్రి కేటీఆర్‌లను అరెస్టు చేసి సీబీఐ విచారణ చేపట్టాలన్నారు. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

–సాక్షి నెట్‌వర్క్



ఏర్గట్ల మండల కేంద్రంలో ..



మోర్తాడ్‌లో..



వర్ని మండల కేంద్రంలో ..



చందూర్‌లో..



కోటగిరిలో..



కమ్మర్‌పల్లిలో..

వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



మాక్లూర్ : అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి దుడ్డు గంగాధర్ డిమాండ్ చేశారు. ఆదివారం మాణిక్‌భండార్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు రోజులుగా జిల్లా వ్యాప్తంగా కురిసిన వర్షాలకు కొన్ని చోట్ల పెరిగిన మక్క పంట నేల కొరగటంతో పాటు కోతకు వచ్చిన వరిలో గింజలు రాలిపోయి రైతులు నష్టపోయారని అన్నారు. నష్టపోయిన రైతులను మండలాల వారీగా గుర్తించి తగిన నష్టపరిహారం ఇప్పించాలన్నారు. పోతన్న, సాయిలు, లక్ష్మణ్ ఉన్నారు.

మహాలక్ష్మి ఆలయంలో పూజలు



పూజలు చేస్తున్న ఆర్యవైశ్య సంఘం మహిళలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని మహాలక్ష్మి ఆలయంలో శైవక్షేత్ర వనితా శక్తి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి నెలా ఒక్కో ఆలయంలో మనసారే మనసార మన అమ్మకు కార్యక్రమంలో భాగంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి నైవైద్యం, ఒడి బియ్యం అందజేస్తున్నట్లు మహిళలు తెలిపారు. మూడు బృందాలు ఏర్పడి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మహిళలు చెప్పారు.

నేడు శివాలయంలో..

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్దుల గుట్టపై గల శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే స్వామివారి ఉత్సవ విగ్రహాలకు ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకిసేవ ఉంటుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

విఠలేశ్వర ఆలయంలో అన్నదానం

రుద్రూర్: మండల కేంద్రంలోని విఠలేశ్వర ఆలయంలో ఆదివారం అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయాన్ని పునః ప్రారంభం చేశారు. ఇప్పటి నుంచి ప్రతి నెలలో వచ్చే రెండు ద్వాదశి రోజుల్లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు చిదుర వీరేశం, గెంటిల సాయిలు తెలిపారు. మొదటి అన్నదాన కార్యక్రమాన్ని కార్యదర్శి గెంటిల సాయిలు సహకారంతో నిర్వహించామని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అన్నదాన దాతలు, పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ స్వామి

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలో రూ.70 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టే సీసీ రోడ్ల నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ గడ్డం స్వామి ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ గౌతమి, సొసైటీ చైర్మన్ రేగుంట దేవేందర్, అజ్మత్ హుస్సేన్, బద్దం రాజేశ్వర్, మురళి, రాజేష్, హరీష్, సుమన్ పాల్గొన్నారు.

పచ్చలనడ్కుడ విద్యార్థుల విజ్ఞాన యాత్ర



కలెక్టరేట్ వద్ద విద్యార్థులు

వేల్పూర్: పచ్చలనడ్కుడ హైస్కూలు విద్యార్థులు ఆదివారం విజ్ఞాన విహార యాత్రలో భాగంగా జిల్లా కలెక్టర్ సమీకృత కార్యాలయాన్ని సందర్శించారు. కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల పనితీరు గురించి హెచ్ఎం సురేష్, విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు బాసర పుణ్యక్షేత్రం, ట్రిపుల్ ఐటీ కళాశాలను సందర్శించారు. విజ్ఞాన విహారయాత్ర విద్యార్థులకు భవిష్యత్తులో మంచి స్ఫూర్తిని ఇస్తుందని హెచ్ఎం పేర్కొన్నారు. టీచర్లు గంగనర్సయ్య, లింబగిరిస్వామి, షేక్ మదర్, విద్యార్థులు పాల్గొన్నారు.